# నీళ్ళు నిండిన కళ్ళతో,

——శ్రీమతి రోజాకుమారి

"సరసిజా! ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?"

"రాజా! అటు చూడు"

"ఏముంది?"

"నీ కేంకనిపిస్తుంది?"

"మొదటిగా కనిపించేది మహారాజా కాలేజి. చుట్టుప్రక్కల కిళ్లీకొట్లు అంతకంటే ఏముంది.

"రాజా!" ఆకాలేజి ఒకప్పుడు విజయనగర వైభవానికి చిహ్నంకదూ!

"అవును ఇప్పటికీ దానికా కళ ఎక్కడో ఉన్నదనిపిస్తుంది"

"కాని, దాన్ని కట్టించిన రాజులు పోయారు రాజ్యాలుపోయాయి"

"అవును చరిత్రలో గొప్పతనమదే"

"కాని, కోట కూడ కాలగర్భంలో తన వైభవాన్ని పోగొట్టుకుంటుంది కదూ?"

"అవును ఈసృష్టిలో ఏదీ శాశ్వతం కాదు".

"మరి మనిషికెందుకా తాపత్రయం".

"అదే సృష్టి రహస్యం, ఆశ లేనిదే మనిషి బ్రతకలేడు. మనిషి బ్రతికేటందుకు ఆహారం ఎంత ముఖ్యమో ఆశలు తాపత్రయాలు అంతముఖ్యం"

"ప్రతి మనిషి ఎప్పుడో ఒకప్పుడు పోవలసినవాడే కదా? మరెందుకు తాపత్రయాలు, ఎప్పుడైనా తప్పని మరణాన్ని గురించెందుకు భయం".

"పిచ్చిదానా! నీలాగే అందరూ అనుకుంటే దేశం ఇంత ఆధునికంగా అభివృద్ధి అయ్యేదా? మనిషి బ్రతికి నన్నాళ్లు ఉపయోగించడానికే బ్రహ్మ మెదడు నిచ్చింది. ఇక మరణ భయం అంటావా; అది మరణాన్ని గురించి భయంకాదు. తను పుట్టినదగ్గరనుండి ఆ ప్రాంతాలకి, ఆ మనుషులకీ తనకి ఉన్న బంధాన్ని తెంపుకోలేక బాధ. అందుకే ఆవశాన దశలో ఆబాధ లేకుండా ఉండేందుకే కొంత వయసు వచ్చాక వైరాగ్యాన్ని నెమ్మదిగా మనసుకు పట్టించుకోవాలి అప్పుడు మరణం భయంకరంకాక విశ్రాంతి సమకూరుతుందని మన వేదాలు చెప్తాయి అయినా ఇంకా చిన్నదానవు నీకీ ఆలోచన ఎందుకు వచ్చింది. అది ఆలోచించేందుకు ముందు కాలముంది"అన్నాను.

"మరణానికి చిన్నా పెద్దా అనే భేదముందంటావా?

"లేకపోవచ్చు కాని ఆవిషయం మన కప్రస్తుతం అంటాను"

"ప్రస్తుతా ప్రస్తుతాలు సమయం వస్తేగాని తెలియదేమోలే"

"సరసిజా! నీకీ ఆలోచనలు ఆరోగ్య ప్రదంకాదు. ఇంకేమైనా మాట్లాడు"

"రాజా! నన్ను కొంత సేపు వంటరిగా ఉండనీ"

సరసజది విచిత్రమైన మనస్తత్వం. ప్రపంచంలో ఉత్సాహం, ఆనందం, శాంతి అన్నీ తనదగ్గరే

## "నేను - నువ్వు"

——వీరపల్లె వీణావాణి

కృష్ణపక్షపు కటిక చీకటిలాంటి
నీ కూలిన జీవితం పాలిట
పున్నమి కౌముదీ శీతల కిరణాన్ని నేను
వసంత ఋతువే స్పృశించక
శిశిరస్పర్శచే వల్లకాడైన
నీజీవన వనంలో
పరుగులు తీసే పసిడి హరిణాన్ని నేను-
భగ్నమైపోయిన నా హృదయ వీణలో
భద్రంగా ఒదిగి ఉన్న నిక్వాణానివి నువ్వు
ఆరిపోయిన నాజీవన కుంపటిలో
అనునిత్యం రావణ కాష్ఠంలా
రగులుతున్న ఏకైక స్మృత్యాగ్ని
కణానివి నువ్వే!

ఉన్నాయేమో అనే భ్రమకలిగించేలా కొంత సేపు ప్రవర్తిస్తుంది. ఇంకోసారి తనకీ ప్రపంచంతో సంబంధం లేనట్లు ప్రవర్తిస్తుంది, విచిత్రమైన పరిస్థితుల్లోనే సరసిజ నాజీవితంలో ప్రవేశించింది. అప్పుడు నాకు కొత్తగా ఉద్యోగం వచ్చినరోజులవి. జీవితంలో స్థిరపడడానికి ప్రథమ సోపానం ఏర్పడింది. హైస్కూల్లో B Ed. లెక్కలు టీచరుగా వేశారు. నాన్నగారు ఉద్యోగ రీత్యా ఎన్నో ఊళ్ళు తిరగడం వల్ల ఆయన అరోగ్యం చెప్పుకోదగ్గది కాకపోవడం వల్ల అమ్మ ఆయనతో ప్రతి ఊరు వెళ్ళేది. అప్పటికి మా చెల్లి 16 సంవత్సరాల కన్నెపిల్ల చదువప్పటికే ఆలస్యమైంది మంజులకి క్లాసు పుస్తకాలకంటే నవలు అంటే మక్కువ ఆవిషయం సమయం చూసి ఒక్కోసారి మందలించే వాడిని ఒక్కోసారి గమనించినా గమనించనట్లు ఊరుకునేవాడిని.

ఆరోజు నాకు బాగా జ్ఞాపకం నేను వరండాలో కూర్చుని రాసుకుంటున్నాను అంతలో

"మంజులుందాండీ"అంటూ ఎవరిదో తియ్యని కంఠం వినిపించింది.

"ఉంది ఉండండి పిలుస్తాను"అంటూ లోపలికి వెళ్ళి మంజుతో చెప్పి నాగదిలోకి వెళ్ళి కూర్చున్నాను. ఆ అమ్మాయి వెళిపోయిందని చెప్పిన తరువాత గాని నేను బయటకురాలేదు. చిన్నప్పటినుండి నాకు అమ్మాయిలతో

(13వ పేజి తరువాయి)

అమ్మాయి తిరిగి వివాహానికి అనర్హురాలని అంటుంది సమాజం. అయినా సహృదయంతో నన్ను వివాహం చేసుకుందుకి ముందడుగు వేశారాయన. కాలేజీల్లో పోటీల్లో బల్ల చరిచి వివాహాల మీద ఉపన్యాసాలు ఇవ్వడంలేదు ఆదర్శానికి ప్రతీకలా విశ్వంలాంటి వాళ్లు నూటికి ఒకరు ఉంటే చాలు, నరనరాల్లో జీర్ణించి పోయిన మూఢాచారాలు మారడానికి; పురుషులంతా విశ్వంలాంటి వాళ్లే అయితే ఎంత బాగుంటుంది? జన్మ జన్మలకీ విశ్వం నాకు భర్త కావాలి. రాధ నాకు స్నేహితురాలు కావాలి, అని దైవాన్ని మనఃపూర్వకంగా ప్రార్థించేను.

మంగళ వాద్యాలు మారుమ్రోగేయి. నేను తేరుకుని కళ్ళు ఒత్తుకున్నాను.

"మాంగళ్యం తంతునా నేన మమ
జీవన హేతూనాం...
కంఠె బధ్నామి శుభగే త్వంజీవ
శరదాం శతం..."

పురోహితుడు మంత్రాలు చదువుతూండగా విశ్వం నా మెళ్ళో మెరుస్తున్న మంగళ సూత్రం ముడి వేసేరు. అంతా మా వధూవరులపై శుభాక్షతలు జల్లేరు. పురోహితుడు పెద్దలందరకీ నమస్కరించి, ఆశీస్సులు అందుకోమన్నాడు నేను ముందుగా నా హితైషి స్నేహితురాలు, ఆత్మబంధువు అయిన రాధ వేపు సాగి పోయేను. అంతా ఆశ్చర్యంగా చూసేరు. రాధ వదనంలో సహస్రకమలాలు ఒక్కసారి వికసించినంత సంతోషాన్ని గుర్తించేను. రాధ పదకమలాలకి నమస్కరిస్తూంటే, విశాలమైన రాధ కనుదోయిలో ఉబికిన ఆనంద బాష్పాలు నా హస్తాలమీద పడ్డాయి. వాత్సల్యాపూరితంగా దీవించి, మనసారా నన్ను మరొక్క మారు కౌగలించుకుంది. విశ్వం వెలుగుతో నా హృదయం నిండిపోయింది. ●

## పరిభ్రమించే దూరదర్శిని 2

అంతరిక్ష దూరదర్శిని జీవితకాలం 15 సంవత్సరాలు అని అంచనా. అయితే 20 ఏళ్ల వరకూ పనిచేసే అవకాశం లేకపోలేదని నిర్మాతల అభిప్రాయం. దీనిలో వ్యోమగాములుండరు. పనులన్నీ తనకు తానే చేసుకొంటుంది. కాని $2\frac{1}{2}$ సంవత్సరాల కొకసారి వ్యోమగాములు ఆ నౌకలో ప్రవేశించి దూరదర్శినికి అవసరమైన మరమ్మత్తులు చేస్తారు, కొత్త భాగాలు చేరుస్తారు. దీని పూర్తి నిర్వహణకు బాధ్యత వహించినది గొడార్డ స్పేస్ ఫ్లైట్ సెంటర్.

అంతరిక్ష దూరదర్శిని ప్రయోగించడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అంత ధనవ్యయం నిష్ప్రయోజనంగా కొందరికి కనిపించవచ్చు. అయితే విజ్ఞానం యొక్క లక్ష్యాలలో విశ్వంయొక్క సృష్టి స్థితి లయాలు తెలుసుకోవడం ఒకటి. ఖగోళాల జ్ఞానం సంపాదించడంలో దూరదర్శిని ప్రధాన పాత్ర వహిస్తుంది. అయితే, భూకేంద్రాలలోనున్న దూరదర్శినులకు ప్రకృతి సిద్ధంగా ఒక అవరోధముంది. నక్షత్రాల కాంతి భూతలాన్ని చేరేలోపుగా కొన్నివందల మైళ్ల దళసరిగల గాలిలోంచి ప్రయాణం చేయాలి. ఆ ప్రయాణంలో కాంతిలోకొన్ని భాగాలను గాలి, ఇతర వాయువులు హరిస్తాయి. కాగా, వాటినుండి లభ్యం కావలసిన వివరాలు లభించవు.

మాట్లాడే అలవాటులేదు. తప్పనిసరై మాట్లాడవలసివస్తే నెర్వస్ ఫీల్ అవుతాను. ఈవిషయమై నా ఫ్రెండ్సు అంతా నన్ను గేలిచెయ్యడం కద్దు. కొందరు 'నీకు భయం' అన్నారు. కొందరు "నీవు పిరికివాడివి"అన్నారు. మరికొందరు "నీవు ఇన్ ఫీరియారిటీ ఫీల్ అవుతావు"అన్నారు. ఇంకా కొందరు "నువ్వు సన్యాసం పుచ్చుకోవలసిన వాడివి కాలేజీయోగం బాగుండక నీలాటివాణ్ణి భరిస్తోంది" అన్నారు. అయినా నేనెప్పుడూ వీటిని గురించి పట్టించుకోదలుచుకోలేదు ఈ కారణాల్లో ఏ కారణమైనా మీరనుకోండి నేనుమాత్రం ఎటువంటి అభ్యంతరం చెప్పదలుచుకోలేదు. ఎందుకంటే వాటిల్లో ఏదో ఒకటి కారణమై ఉంటుందన్న అనుమానం నాకు ఉంది కాబట్టి. ఇటువంటి మనోప్రవత్తు ఉన్న నాకు సరసిజతో స్నేహం ఇప్పటికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

తరువాత తరచు ఆమె రావటం నేను తప్పించుకు తిరగడం సాధారణ దిన చర్యలో కలసిపోయింది.

ఆరోజు ఆదివారం గదిలో కూర్చుని రాసుకుంటున్నాను. 'మంజుల లేదా అండీ?' అదే ప్రశ్న, అదే కంఠం ఈసారి సమాధానం చెప్పక తప్పదు.

'లేదండీ ఊరికి వెళ్లింది' ఇంక వెళితే బాగుండును అన్నట్లుగా చెప్పాను. ఊరుకు వెళ్లిందా? చెప్పనే లేదే! ఎప్పుడు వస్తుంది"

"మా అమ్మగారికి కొంచెంబాగుంటే వస్తుంది" ఎంతకీ వదలదేమిటి అని మనసులో చిరాకు అయినా చదువు నేర్పిన సభ్యత అడ్డువస్తోంది.

"అయితే మంజు వచ్చేవరకు నాకు పుస్తకాలు దొరకవన్న మాట"

"అంతేమరి" పుస్తకాల పురుగు కాబోలు ఖర్మ. ఇంతైనా విడిచిపెడితే బాగుండును.

"చూడండీ. మీరేమి అనుకోకపోతే ఈపుస్తకాలు తీసుకొని మంజు దగ్గర ఉన్న పుస్తకాలు ఇవ్వండి" అంటు ముందుకు వచ్చి టేబిల్ మీద పుస్తకాలు పెట్టింది.

"ఈసారి నాకు నిజంగానే చలి జ్వరం వచ్చినంత పనైంది

నాభయానికి తగ్గట్టుగానే ఆమె

"క్షమించండి. మీఅనుమతి లేకుండానే కూర్చుంటున్నాను." అంటూ ఎదుట కుర్చీలో కూర్చుంది.

గట్టి పిండం వదిలేటట్లులేదు అని మనసులోనే విసుక్కుని "దానికేం కూర్చోండి" అని పుస్తకాలు తేవటానికి లోపలకి వెళ్ళాను నేను తిరిగి వచ్చేటప్పటికి ఆమె టేబిల్ మీదకు తల ఆన్చివుంది.

"ఈమె నిలబడి నిద్రపోయే రకం కాబోలు" అనుకుంటూ పుస్తకాలు తెచ్చి "ఇవిగో పుస్తకాలు" అంటూ టేబుల్ మీద పెట్టాను.

ఆమెనుండి ఎటువంటి సమాధానము



లేదు. నిద్రపోయిందికాబోలు.

"ఏమండీ ఇవిగోపుస్తకాలు" ఈసారి విసుగు ధ్వనించింది నా గొంతుకలో

అయినా సమాధానంలేదు.

"ఏమండీ! మిమ్మల్నే ఇవిగో పుస్తకాలు" ఈసారికూడ సమాధానం రాకపోవటంతో నాకనుమానం వచ్చింది. దగ్గరగా వెళ్లిచూసేను ఆమె స్పృహలో ఉన్నట్లులేదు పిడికిలిబిగించివుంది శరీరం అంత స్నానంచేసినట్టు నీటిమయం. ఇంతలో ఏమైందో తెలియక ఏం చెయ్యాలో అర్థంకాక ఆమెవేపు నిశ్చేష్టుడనై చూస్తున్నాను. కొంతసేపైన తరువాత జ్ఞాపకం వచ్చింది. ఎందుకయినామంచిదని కాసిన్ని నీళ్ళు ముఖంమీద జల్లేను. కళ్ళు తెరచింది కాని మాట్లాడలేక పోతోందని అర్థమయింది. నాలో ఎక్కోడో దాగిఉన్న మానవత్వం వెన్నుతట్టి లేపింది. నెమ్మదిగా ఆమెను పట్టుకొని Bed మీద ఉంచాను. ఆలా ఆమెను పట్టుకొనేటప్పుడు నాచెయ్యి వణకటం శరీరం జలదరించటం నాకింకా బాగ గుర్తు నిస్సహా

యంగా పడిఉన్న ఆమె ముఖంలో అలసట కొట్టొచ్చినట్లు వుంది. ఆమె ముఖాన్ని చూడటం అదే మొదటిసారి అంటే మీరు ఆశ్చర్య పడవచ్చు కాని అది నూరుపాళ్ళు నిజం. ఆమెలోని అందాన్ని అప్పుడేగుర్తించాను సొగసైన ఆకళ్ళని తాకాలని నాలో కలిగిన భావం నాకే నమ్మదగ్గదిగా కనపించదు ఆయినా ఆ భావం అబద్ధం కాదని బల్ల గుద్ది మరీ చెప్పగలను. అందంగా కోలగాఉన్న ఆ ముఖం, కొనదేరిన ముక్కు, పచ్చని శరీరచ్ఛాయ, విశాలమైన పాల భాగం, చక్కని అంగ సౌష్టవం నేను మగవాడినన్న విషయాన్ని గుర్తుచేసేయి. నాకు తెలియకుండానే ఆమె ముఖాన్ని నా చేతుల్లోకి తీసుకున్నాను. అలా ఎంతసేపు ఆ అందమైన ముఖాన్ని చూసేనో నాకు గుర్తులేదు ఆమె కళ్ళు విప్పిచూసే టప్పటికి నేను ఉన్మత్తుడనై అందాన్ని ఆస్వాదించటంలో నిమగ్నుణ్ణయ్యాను. ఆమె ఎంతో మధురంగా, చిలిపిగా నా ముఖంలోకి చూసి నవ్వింది. అప్పుడర్థమైంది నేనేస్థితిలో ఉన్నానో ఒక్క క్షణంలో బాహ్య ప్రపంచంలోకి వచ్చాను. ఆమె ముఖం చూడడానికి సిగ్గనిపించింది. మనసులో ఏదో తెలియని అలజడి రేగింది. కాఫీ తెచ్చే నెపంతో అక్కడ నుండి తప్పుకున్నాను. నేను మళ్ళీ కాఫీ కప్పుతో వచ్చే టప్పటికి ఆమె ఎటో శూన్యంలోకి చూస్తోంది. ఆసమయంలో ఆమె ఒక చిత్రకారుడు చిత్రించిన తపస్విని లాగ వుంది. ఆమె నా రాకను గుర్తించి నట్లుగా నావైపు చూసింది. ఆచూపుల్లో ఏముందో ఇదమిద్ధంగా చెప్పలేను. కాని నేరం చేసేనన్నభావం నన్ను పీడిస్తున్నది. దగ్గరగా వెళ్ళి కాఫీ ఇస్తూ "నన్ను క్షమించండి" అన్నాను.

"ఎందుకు ? మీరేం తప్పు చేసేరని" అంటూ వెడల్పాటి కళ్ళను ఇంకా వెడల్పుచేసి వింతగా నావైపు చూడసాగింది.

"అంటే? మీకు నామీద కోపం లేదన్న మాట. ఆ పరిస్థితుల్లో నేను మిమ్మల్ని తాకటం నేరమే"

"చెయ్యని నేరాన్ని ఊహించుకొని అనవసరంగా బాధపడుతున్నారు, ఈ ప్రపంచంలో బాధపడవలసిన విషయాలు చాలవున్నాయి. వాటిగురించి బాధపడండి" అంటూ నవ్వుతూ వింతగా మాట్లాడింది ఆమె చెప్పినది నిజమే కాబోలు ననిపించింది.

"మీ ఆరోగ్యం బాగున్నట్లులేదు" అన్నాను సంభాషణ మారుస్తూ "పెద్దగా ఆనారోగ్యమేమీకాదు, కొద్దిగా కళ్ళు తిరిగాయి అంతే. నా కలవాటే మీకు కొత్త" అంటూ కాఫీ త్రాగటంలో నిమగ్నురాలైంది.

నాకు తెలియకుండానే ఆమెను గూర్చి వివరాలు తెలుసుకోవాలని ఆతృత పెరిగింది.

"మీ పేరు తెలుసుకోవచ్చా?అన్నాను. నా ప్రశ్నకు నాకే ఆశ్చర్యం వేసింది నేనేమిటో నాకిప్పుడే తెలియ సాగింది. నేను అందరూ అనుకునే టంత పిరికివాడిని కానన్నమాట. అవకాశం రానందువల్ల ఇన్నాళ్ళు ఆవిషయం తెలుసుకోలేకపోయాను.

"అభ్యంతర మేముంది, మీకు తెలుసుకోవాలనివుంటే నా పేరు సరసిజ" చక్కటిపేరు రూపానికి సరియైన నిర్వ



చనమనిపించింది.

"చక్కగా వుంది"అన్నాను ఆమె నా చూస్తూ.

"ఏమిటి పేరా ? నేనే ?"అంటూ చిలిపిగా నవ్వుతూ నావేపు చూడసాగింది.

"రెండూనూ" అన్నాను. అంత ధైర్యము, చొరవా ఎలా వచ్చాయో చెప్పమంటే ఇప్పటికీ నేను చెప్పలేను. బహుశా ఆమెఅందంలోని మోహనత్వం నన్ను అలా అనడానికి పురికొల్పింది. ఆరోజు సంఘటన అలా జరిగింది. ఆమె వెళ్ళిపోయింది. కాని నా మనసులో నుండి మాత్రంకాదు.

మర్నాడు ఆమె వస్తుందేమోనని చూడసాగేను. ఆరోజంతా పిచ్చి పట్టిన వాడిలా గుమ్మంవేపే ఏక్షణాన్నయినా రావచ్చునని చూడసాగాను. ఆరోజేకాదు తరువాత నాలుగురోజులు గడచిపోయాయి నాలో నిరీక్షణ విసుగు ఎక్కువ కాసాగాయి. ఆరోజు సాయంత్రం వంటింటిలో వంటతో సతమత మౌతున్నాను. వంటచేస్తూ ఆమెను గూర్చి ఆలోచిస్తున్నాను. ఎప్పుడు వచ్చిందో తెలియదు గాని పగలబడి నవ్వుతోంది ఉలిక్కిపడి చూసేను.

" కూర్చునే కునికేస్తున్నారా ?" "వంటచేస్తున్నారా ? నేనువచ్చి ఎంత సేపైందోతెలుసా పావుగంట అవుతోంది. అన్నం మాడి నాలుగంగుళాల దళసరిని అట్టకట్టి వుంటుంది. ముక్కు బద్దలవుతోంది" అంటూ అన్నాన్ని దించింది.

అప్పటివరకు నాకు వాసనైనా రాకపోవటం ఆశ్చర్యమే.

"మళ్ళీ పుస్తకాలకా ? అన్నాను నీవు అనాలో మీరు అనాలో తెలియక

"మరి ? మీకోసం వస్తాననుకున్నారా?

"ఉహూ నాఉద్దేశం అదికాదు ?

మనసులో మాట బయటపెట్టిందని ఖంగారుపడిపోయాను" ఆరోజు ఆమె ఎక్కువసేపు వుండలేదు.

ఆతరువాత మాస్నేహానికి పట్టపగ్గాలులేవు. ఆమె ఇల్లు పైనుండి చూడడం తప్ప ఆమె తలిదండ్రులనుగాని మరెవరినైనాగాని నేను చూసిన గుర్తులేదు. ఆమెకంత స్వేచ్ఛ యిచ్చేరంటే వారెంతో నాగరీకులై ఉంటారనుకున్నాను.

ఒక రోజు ఆమె ప్రత్యేకంగా అలంకరించుకొని వచ్చింది. తలంటుకున్న జుట్టును వదులుగా జడవేసి ఒకే ఒక ఎఱ్ఱటి ముద్దమందార పువ్వును పెట్టుకుంది, నొసటికి గుండ్రంగా ఉన్న ఎఱ్ఱటి పెద్దబొట్టు కళ్ళకు తీర్చిదిద్దిన కాటుక, ఎఱ్ఱని రక్తవర్ణం చీర అదేరంగు జాకెట్టు. చీర రంగు చెదరి ముఖంమీద పడిందా ! అన్నట్లుఉంది, అన్నెందుకు ఆసమయంలో ఆమె అందానికి ప్రతిరూపమే ననవచ్చు, నేను కవినైతే ఆమెనుగూర్చి కావ్యాన్నే రాసేవాడిని, నేను రెప్పవాల్చటం మర్చిపోయి ఆమెనే చూస్తున్నాను.

"ఏంటి ? నాముఖాన్న కోతులాడుతున్నాయా ? అలా చూస్తున్నారు?"

అప్పటికి గాని నేనీ ప్రపంచంలోకి రాలేకపోయేను. "ఛ, నీ ప్రశ్నతో చక్కని ఆనందాన్ని పాడుచేసేవు"

"అంటే ? నన్ను చూడ్డంలో ఉన్న ఆనందం. మాట్లాడంలోలేదంటారా ?"

"లేదు, మాట్లాడటంవల్ల దృష్టి చెదురుతుంది". అదిసరేగాని "సరసిజా! ఈ అందం నాస్వంతమెప్పుడౌతుంది"

"అంటే? ఇప్పుడు మీస్వంతం కాదా ? నాకు తెలిసినంత మటుకు ఇది ఇంకెవరికీ చెందదే !"

" అలా కాదు "

"మరెలా ?"

"పెళ్ళి చేసుకొని స్వంతం చేసుకోవాలి. నీ అందానికి, మనసుకి నేనొక్కడినే అధికారిని కావాలి"

"పాపం, అధికారం చలాయించాలని కోరిక కలిగిందన్నమాట".

"పోనీ, అలాగే అనుకో. ఏదైన ఆ అధికారంలో నీకు, నాకు ఆనందమే గాని బాధవుండదు."

"రాజా, పెళ్ళిమీద నాకు దృష్టి లేదు. పెళ్లిప్రేమకి ఫులిస్టాప్ చెప్తుంది."

"సరసిజా ! నవలలు అతిగా చదివి ఇలా ఆలోచస్తున్నావు"

"రాజా ! నాశరీరాన్ని కాక నన్ను నన్నుగా ప్రేమించలేవా ?

"అది పిచ్చిప్రశ్న అది సంపూర్ణమైన తృప్తినివ్వదు, పెళ్లివల్ల జీవి

తరువాయి 24వ పేజీలో)

(21వ పేజీ తరువాయి)

తాంతం కలసివుంటాము, మనిద్దరం ఒక్కచోటే వుంటామన్న ధైర్యం వుంటుంది".

"పెళ్లి కాకపోతే వుండలేమా ?

"అసాధ్యం అందుకు లోకం హర్షించదు, కన్న తల్లిదండ్రులు వప్పుకోరు. మనసంగీకరించదు, అన్నింటినీ మించి వయసు ప్రేరేపించే కోరికలనుండి తప్పించుకోలేము. అదీ నా భయం"

"రాజా నేనెప్పుడూ జరిగినదాన్ని గురించి ఆలోచించను. ఎందుకంటే అది తిరిగి రాదు, దానిగురించి ఆలోచన అనవసరం, భవిష్యత్ అంటావా! అది వుందోలేదో తెలియదు. తెలియని దాన్నిగురించి ఆలోచించి ఉన్న ఆనందాన్ని పోగొట్టుకోలేను. అందుకేఉన్నది వర్తమానం ఒక్కటే ఏక్షణానికాక్షణమే శాశ్వతం. శాశ్వతమనేది వేరే లేదు. ఆది సరేగాని నేనొకటి అడుగుతాను చెప్తావా ?"

"ఒకటేమిటి ఎన్నైనా అడుగు"

"ఒక్కసారి సాయంత్రం మా ఇంటికి వస్తావా ?

"సాయంత్రమా ! దేనికి ?"

"అదే అడగొద్దన్నాను. చెప్పింది చెయ్యటమే నీ విధి"

"చిత్తం, దేవిగారి ఆజ్ఞ. పోనీ కారణమైనా చెప్తావా ?"

"ఏం చెప్పకపోతే రావా ?

"అలాగనికాదు గాని, కారణాన్ని బట్టి సమయా సమయాలు చూసుకొని పనులు సర్దుకొనిరావాలి"

"తెలివికి సంతోషించాం గాని ఈ రోజు నాపుట్టినరోజు అందుకని"

"అన్యాయం ముందుగా ఎందుకు చెప్పలేదు."

"చెప్తె ఏంచేసేవాడివి ?

"ఏదైనా ప్రజంట్ తెచ్చేవాడిని"

"నీదగ్గరేముంది ఇవ్వటానికి"

"ఏమీ లేదా ?"

"ఔను ఏమీలేదు నీవే నామనిషివైన వ్పుడు నీవన్నీ నావేకదా! నావి నాకే ఇస్తే హాస్యాస్పదంగా ఉండదూ ?"

"పోనీలే నీతో వాదించి నేనెప్పుడు నెగ్గాను కనుక"

"వస్తావా రావా ?"

"వస్తాను. సరా ?"

"Thank you నాకు చాల పని వుంది వస్తాను. సాయంత్రం సినిమా ప్రోగ్రాం కూడ వుంది మరచిపోకూడదు తెలిసిందా!" అంటూ హడావిడిగా వెళిపోయింది.

* * * *

ఆ సాయంత్రం ఇంటికి వస్తూనే సరసిజ వాళ్ళ ఇంటికి బయలుదేరాను అదే మొదటిసారి నేను వాళ్ళయింటికి వెళ్ళటం, నాలో కొత్తవాళ్ల ఏర్పడిన బెరుకుతో ఆఇంట్లో అడుగుపెట్టాను.

"సరసిజ వుందాండీ ?" అంటూ అడిగాను.

గోడకి కేలండరు తగిలిస్తున్న ఆమె వెనుకకు తిరిగి రండి"అంటూ వచ్చి కుర్చీదగ్గరగా వేసింది.

"సరసిజ లోపల డ్రస్ అవుతొంది కూర్చోండి"అంది ఆమెకు దగ్గరదగ్గర పాతిక సంవత్సరాలుంటాయి. ఆఇంటిని బట్టి వారతి సామాన్య కుటుంబీకులని తెలుస్తోంది. లోపల పెద్దంల్లేమీకాదు. ఇంట్లో ఖరీదైన ఫర్నిచర్ ఏమి లేదు రెండు కుర్చీలు మధ్యగా ఒక టేబుల్ వారగా కట్టి బీరువా ఉంది. గోడకి రెండు కేలండర్లు పాతఫొటోలుకొన్ని వున్నాయి. అంతకు మించి చెప్పుకోదగినవేమి లేవు. నేను ఇల్లు పరిశీలించడంలో వున్నాను.

"Sorry"అంటూ వచ్చింది సరసిజ

"ఎందుకు ?"

"Late" అయినందుకు అంటూ సమాధానంకోసమైనా ఎదురుచూడకుండా రివ్వున లోపలికి వెళ్ళి వచ్చింది. ఆమెవెంట నలుగురమ్మాయిలున్నారు.

"ఈమె మా పెద్దక్క పోస్టాఫీలో work చేస్తోంది. అంటూ నలుగురక్కలని పరిచయం చేసింది.అందరు B.A. పాసైనవాళ్ళే. కాని వాళ్ళలో ఏ ఒక్కరికీ సరసిజకున్న అందంగాని, ఆమెతాలూకు పోలికలుగాని కనిపించలేదు. పైగా అందరూ చామనచాయగా

ఉన్నారు. ప్రత్యేకించి గుర్తుపెట్టుకోవలసిన వాళ్ళెవరూలేరు. వాళ్ళ మధ్య సరసిజ చుక్కల్లో ఉన్న చందమామ లాగఉంది, వారిలో ఏఒక్కరూ సరసిజ లాగ తియ్యగా నవ్వలేకపోయారు. అందరూ పదినిముషాలుండి వెళ్ళిపోయారు. నేనూహించిన వాతావరణం వేరు. ఎదురైనది వేరు. ఇంతలో సరసిజ అమ్మగారు కాఫీ టిఫినూ ఇచ్చి పలకరించి లోపలికి వెళ్ళిపోయారు. మేము మాట్లాడుకుంటూ తింటున్నాము. ఇంతలో ఎవరో నడివయసావిడ "సరసిజా! అమ్మ వున్నారా? పాలు విరిగిపోయాయి గ్లాసుడు పాలు ఇమ్మందు" అంటూ ఇంట్లో ప్రవేశించింది. ఇంతలో ఆ మాటలు విని సరసిజ తల్లి బయటకు వచ్చి ఆమెను పలకరించి గ్లాసుతో పాలిచ్చి ఆమెను వీధివరకు సాగనంపింది ఈలోపుగా ఆమె తీక్షణంగా నన్ను పరిశీలించటం నేను గమనించకపోలేదు. వీధిలో వారిమాటలు స్పష్టంగా వినిపించసాగాయి. "ఏంటొదినా? ఎవరా అబ్బాయి చక్కగావున్నాడు" అందామె.

"మాకు తెలుసున్నవాళ్ళబ్బాయి"

"అలాగా? సరసిజ చనువుగా వుంటేను, ప్రేమ వ్యవహారమేమో కాబోయే అల్లుడు కాబోలు ననుకున్నా. అలాటిదేమైనావుంటే తొందరగా ఆ మూడు ముళ్లు వేయించండి. అసలే కాలం మంచిదికాదు. ఏ సమయాని కేబుద్ధి పుడుతుందో పెద్ద పిల్లలకవనిదే ఎలాగని అనుకోక. ఈ కాలంలో ఏపిల్లకి కుదిరితే వాళ్లకేచేస్తున్నారు" అంటూ తొందరగా తనధోరణిలో చెప్పుకుపోతున్నది.

"అబ్బె! అలాటిదేమి లేదొదినా. అయినా సరసిజ ఇంకా చిన్నపిల్ల దానికి పెళ్ళంటేనే సరిగా తెలియదూ".

వచ్చినావిడ మాటలు నా గుండెల్లో సూటిగా తగిలాయి సరసిజకు నాకు పెళ్లి అనే భావన ఎంతో మధురంగా ఉంది. సరసిజ ఏమనుకుందో సరిగా తెలియదు గాని చిన్నగా నవ్వుతోంది. ఆనవ్వులో భావాన్ని గ్రహించడానికి ప్రయత్నించి విఫలుణయ్యాను. సరసిజ చిన్నపిల్లేమి కాదు మరి వాళ్లమ్మ అలాగంటుందేమిటి? పెళ్లికి అభ్యంతరం పెడుతుంది కాబోలు. ఈ అనుమానం ముల్లై నామనసున గుచ్చుకుంది అయినా తామిద్దరం ఇష్టపడితేచాలు అని సమాధాన పడ్డాను.

ఆ రోజు తరవాత పదిహేనురోజుల వరకు సరసిజ కనిపించలేదు. ఇలా మధ్యమధ్యన నాలుగైదు రోజులు కలవకుండా ఉండటం అలవాటే అయినా ఇన్ని రోజులు భరించటం కష్టమయి ఇంచుమించుగా పిచ్చివాడనయ్యాననే చెప్పవచ్చు. ఆ రోజు సాయంకాలం వచ్చింది.మనిషి బాగ క్రుంగిపోయినట్లుగా వుంది. కళ్లు లోతుకుపోయి పచ్చటి శరీరం రాగిరంగు తేలింది. నీరసం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది, ఆమె అలా వున్నందుకు ఒకప్రక్క హృదయం ద్రవించింది వేరొకప్రక్క ఆమె కారణం చెప్పకుండా ఇంతకాలం రానందుకు విసుగు కోపం పోటీపడసాగాయి. మాట్లాడకుండా పలకరించకుండా ప్రక్కకు ముఖంత్రిప్పి కూర్చున్నాను.

"అయ్యగారికి కోపం బాగా నే వచ్చిందన్నమాట"అంటూ నాముఖాన్ని ఆమె వైపుకు త్రిప్పుకుంది.

"నాక్కోపం వస్తే నీకేంటిబాధ"

"అబ్బో! మొద్దబ్బాయికి అలగడం కూడా తెలుసే'' ఏది ముఖంఅచ్చు సోడాబుడ్డిలాగ వుంది తెలుసా! ఉట్టి సోడాబుడ్డికాదు ఆంధ్రా సోడాబుడ్డి" అంటూ గొంతుక బొంగురచేసి అభినయిస్తూ చెప్పింది. నాలో కోపం పటాపంచలయింది.



"దేవిగారు ఇన్నాళ్ళు ఎక్కడ విహారానికెళ్లారో''

"పెళ్లి చూపులకి''

"పెళ్లి చూపులకా ?" నా గుండె లయ తప్పింది ఆశ్చర్యంగా ఆడిగాను.

"ఏం కాకూడదా ?''

"ఎవరితో ?"

"దేముడితో"

నా మనసొక్కసారి స్థిమితపడింది "ఏయ్ హాస్యం కట్టిపెట్టి నిజం చెప్పు" అంటూ చెవు మలిమాను.

"అవును మొద్దబ్బాయి, దేముడు నన్ను పెళ్ళిచేసుకుంటాడట అందుకని ముందుగా పెళ్ళి చూపుల తతంగం జరిగింది. ముందుగా చెప్తే నువ్వు ఉడుక్కుంటావని చెప్పలేదు. ఆది సరే గాని సినిమా కెళదామా ?"

"సినిమాకా ? మరేమి పనిలేకపోతే సరి అమ్మాయిగారు వారానికోసారి దర్శనమిస్తారుగాని సినిమాట సినిమా నేనురాను. పేపర్లు దిద్దుకోవాలి"

"దిద్దుకునేంటెట్టూ ఏం కొంప మునిగిపోయింది పెద్ద, నీశిష్యులు చదివి పడిపోయినట్లు"

"ఆ సరసిజా ! మీ ఇంట్లో అందరూ చదువుకున్నారు కదా ! మరి నువ్వేమి చదివావు''అన్నాను అనాటి విషయం జ్ఞప్తికి వచ్చి "ఎంతంటే ఏమిచెప్తాను. చాలానే చదివేను" అంటూ కుర్చీమీద ధీమాగా కూర్చుని చెయ్యి పైకి విసిరింది.

"చాల చదివావా ?" అంటూ ఆశ్చర్యపోయాను.

"అంటే, ఒక వంద నవల్సు చదివుంటాను. ఇంకా ఎక్కువేనేమో గుర్తులేదు. డిటెక్టివ్స్ అంటావా ? లెక్కలేనన్ని. ఎన్ని పత్రికలున్నయో అన్నీ చదువుతాను ఎన్ని వున్నాయో తెలియదు నువ్వులెక్కచూసి చెప్పు".

"అంటే అమ్మాయిగారికి చదువబ్బ లేదన్నమాట.


With best compliments from :

VIZAG ICE INDUSTRIES

FISHING HARBOUR COMPLEX

VISAKHAPATNAM

"ఆహా అదికాదు చదువురాక పోవడమేమిటి, అదివస్తానంటే నేనే వద్దన్నాను".

"ఎందుకని"

"ఎందుకంటే, ముందు నేను చదువుదామనే అనుకున్నాను. దేముడొకనాడు కల్లో కనిపించి ఓసరసిజా! నువ్వు చదువులోపడితే ఎలాగ ఎన్నో జన్మలనుండి ఒక మొద్దబ్బాయి నీదర్శన భాగ్యం కోసం కాచుకొని వున్నాడు. ఈ జన్మలోనైనా కటాక్షించు. చదువులోపడితే మొద్దబ్బాయిని మర్చిపోతావు అన్నాడు అంటే పోనీ లే పాపం ఎన్నో జన్మలన్నాడు కదా! ఈ జన్మలో గ్రాంట్ చేద్దాము అని చదువును నీకోసం త్యాగం చేసేను" అంటూ అల్లరిగా నవ్వుతోంది.

"అల్లరిపిల్లవి నిన్ను నేనే భరించలేకుండావున్నాను. ఇంక కాలేజీ ఏమి భరిస్తుందిలే. అయినా నీకు చదువబ్బకపోవడమే మంచిది".

"ఎందుకని"

"ఎందుకనా? నువ్వు రోజూ కాలేజీకెళుతూవుంటే ఎంతమందో అబ్బాయిలు ఈ అందాన్ని ఆస్వాదిస్తారు, ఎందరో శృంగార పురుషులు నీగురించి కలలు కంటుంటారు. పోకిరీ కుఱ్ఱాళ్లు నిన్ను ముద్దెట్టుకోవాలని చూస్తారు. ఈ అందం నాఒక్కడికే. అనుభవయోగ్యంకావాలి" అంటూ మృదువుగా చెయ్యి పట్టుకున్నాను.

"అంటే అబ్బాయిగారికి స్వార్థం పాలెక్కువన్నమాట".

"నువ్వేమైనా అనుకో"

"ఏయ్! రాజా చాల పొద్దుపోయింది, అలోచనలు కట్టిపెట్టి ఇంకపద అంటూ పిట్టగోడ దిగింది. అప్పటికి కాని నాకర్థ కాలేదు నేను పాతజ్ఞాపకాల్లో ఉన్నానని అంటే ఇంచుమించుగా రెండు గంటలు జ్ఞాపకాల్లో ఉండిపోయానన్న మాట మహరాజా కాలేజీతో మొదలైన మా మాటలు, ఆలోచనలు, జరిగిన దానిని పునశ్చరణం చేసుకున్నాయన్న మాట అనుకుంటూ క్రిందికి దిగిపోయాను.

తరువాత మేము నాలుగైదుసార్లు కలుసుకున్నాము ఆరోజు శనివారం ఆరోజు దైవప్రార్థన చేయడం నా కలవాటు అలవాటుగా దేముడు గదిలో కళ్ళుమూసుకొని ధ్యానంలో ఉన్నాను ఇంతలో పనిపిల్ల గబగబా వచ్చి

"అయ్యగారు! అయ్యగారూ!" అంది.

ఆ పిలుపులో ఆందోళన, భయం ముప్పిరిగొన్నాయి. నేను కళ్ళుతెరచాను పనిమనిషి గదిముందు కొచ్చి "అయ్యగోరు! గోరం జరిగిపోనాది బాబు"

'ఏమయింది' అన్నాను ఆందోళనగా

"సరసిజమ్మగారు చచ్చిపోయారు"

నా మెదడు మొద్దుబారిపోయింది పనిమనిషి చెంప చెళ్ళుమంది.

"అబద్ధం, వీల్లేదు నేనొప్పుకోను"

"అబద్ధం కాదుబాబు కావాలంటే వీధిలోకెళ్ళి చూడండి" నేనెలా వెళ్ళా

## పరిభ్రమించే దూరదర్శిని

### 3

అట్టిలోపాన్ని సవరించడానికి ఒకేమార్గముంది. గాలిలో చొరబడేలోపునే నక్షత్ర కాంతి దూరదర్శినికి అందాలి. అది సాధ్యం కావడానికి దూరదర్శినిని వాతావరణానికి పైగా ఉంచాలి. అందుకే 600 కిలోమీటర్ల ఎత్తున దూరదర్శిని భూమిచుట్టూ తిరిగేటట్లు దానిని అంతరిక్ష నౌకలో ఏర్పాటు చేయడం. దీనిమూలంగా సంపాదించగల జ్ఞానం కొంచెం కాదు. మౌంట్ పలోమార్ దూరదర్శిని చూడగల నక్షత్రాల కాంతికి 50 రెట్లు కాంతిహీనమైన ఖగోళాల నిది చూడగలదు.

"ధాం" అను పేలుడుతో విశ్వం పుట్టిందని ఇప్పటి వాదం. ఒకే ముద్దగా ఉన్న పదార్థం పేలగానే తునాతునకలై, ఆతునకలు చెదరడం మొదలు పెట్టేయి. ఇంకా చెదురుతూనే ఉన్నాయి. విశ్వం వ్యాకోచిస్తూంది అంటారు. అట్టి ప్రేలుడు జరిగి 700 కోట్ల ఏండ్ల గడిచాయని అంచనా.

ఆకాశంలో దూర దూరాలను చూస్తున్నకొద్దీ కాలంలో అంత వెనక్కు చూస్తున్నామని అర్థం. ఒక గేలక్సీ కోటి కాంతి సంవత్సరాల దూరంలో ఉందంటే దానినుండి బయలు దేరిన కాంతికోటి సంవత్సరాలు ప్రయాణం చేసి భూమిని చేరుకోవాలి. ఈ విధంగా దూరం ఎక్కువైన కొద్దికాలంలో ఎక్కువ వెనక్కు చూస్తున్నామని గుర్తుపెట్టుకోవాలి. ఈ అంతరిక్ష దూరదర్శిని విశ్వం పుట్టిన 70 కోట్లు యేండ్లనుండి నేటివరకు ఆకాశ చరిత్ర చెప్పకలుగుతుంది. X-కిరణ నక్షత్రాల, క్వాసర్ల, పల్సార్ల - రకరకాల నక్షత్రాలు - వివరాలు సేకరించి మానవజ్ఞానాన్ని ఎంతో ముందుకు తీసుకొని పోగలదని విజ్ఞానులు ఆశిస్తున్నారు.

— ★ —

నో తెలియదు ఇల్లు చేరేటప్పటికి జనం కిక్కిరిసిఉన్నారు. అందర్నీ తోసుకుంటూ ముందుకి వెళ్ళాను. నా సరసిజ ఇక లేదని ఆమె నిర్జీవ శరీరం చెప్తుంది. అందమైన కళ్లు మూతలుపడ్డాయి ఇంతలో నాకేమైందోతెలియదు. ఒక్క పెట్టున పడిపోయాను. మళ్ళీ నేను కళ్లు తెరచి చూసేటప్పటికి Bed మీద ఉన్నాను. చుట్టూ డాక్టరు, సరసిజ అక్కలు ఉన్నారు. " Nothing more seri.us షాక్ తిన్నారంతే"అంటూ ఇంజక్షనిచ్చాడు.

"మీపేరు రాజా కదూ" అతను అనుమానంగా నావైపు చూసేడు నేను సమాధానమివ్వలేదు, నానోట్లో నుండి మాటరాలేదు "ఔ"నని ఎవరోఅన్నారు. గదిలో ప్రక్కగా సరసిజతల్లి శూన్యంలోకి చూస్తున్నట్లు కనిపించింది. ఆమె కళ్ళల్లో నీరులేదు. ఎప్పుడో ఇంకి పోయినట్లుగా ఉన్నది. మిగతావాళ్ళు నిర్లిప్తంగా ఉన్నారు. వారి ప్రవర్తన చూస్తే ఎప్పుడో జరుగుతుందనుకున్నది జరిగింది. పడుతుందనుకున్న పిడుగు పడింది అన్నట్లుగా ఉన్నది. నన్ను నెమ్మదిగా అందరూ కలసి ఇంటికి చేర్చారు

సరసిజ నాకళ్ళలో మెదులుతున్నట్లనిపించేది. ఈ జ్ఞాపకాలను తట్టుకొనే శక్తి నాకు పూర్తిగా నశించింది. ఒక నెలరోజులు శలవు పెట్టి ఊళ్ళు తిరిగి వచ్చాను. ఎక్కడకు వెళ్ళినా బాధను మర్చిపోలేకపోయాను. తిరిగి ఇల్లు చేరుకున్నాను, మునుపటి హుషారు లేదు. సరసిజతోవచ్చిన ఆనందం ఆమెతోనే పోయింది. ఎవ్వరితోనూ మాట్లాడేవాడిని కాను. కొందరు నాకు మతి చలించదని అనుకోవటంకూడ నాచెవిని పడింది. ఎవరికీ సమాధానం చెప్పాలన్న భావంలేదు. కాలం నిర్లిప్తంగా గడచిపోతుంది. ఒకరోజు మాయింటి ముందు నీలరంగు కారొచ్చి ఆగింది. ఎవరా అని చూసేను. ఆయనెన్నెక్కడా చూసిన గుర్తులేదు. ఆయన నేరుగా మా ఇంట్లోకి వచ్చాడు. కూర్చోండి" అన్నాను యాథాలాపంగా

"మీ పేరు రాజశేఖర్ కదూ?"

"ఔను"

"మీతో పనుండివచ్చాను'అన్నాడు

"చెప్పండి"

"నేను డక్టర్ శర్మని పేరు విని వుంటారు, ఒకసారి చూసేరు కూడ గుర్తుండకపోవచ్చు"

"చూసేను ? ఎక్కడ"అంటూ గుర్తుచేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాను

"సరసిజ పోయినప్పుడు"

అపుడు లీలగా నాకు గుర్తు రాసాగింది మౌనంగా తలాడించాను.

"సరసిజ చనిపోవటానికి కొన్నిరోజులముందు తాను చనిపోయిన తరవాత ఈ ఉత్తరాన్ని "మీకందజేసే భారాన్ని నామీద ఉంచింది. నేను వారి family Doctor ని ఆమె పోయాక రెండు మూడు సార్లు వాకబ్ చేస్తే మీరు లేరన్నారు వచ్చారని తెలిసి వచ్చాను"అంటూ ఉత్తరాన్ని అందించారు అతిధికి చెయ్యవలసిన మర్యాదలు చేసేను. అతను వెళ్ళిపోయాడు. నాలో ఆతృత పెరగసాగింది. సరసిజ ఏమి రాసుంటుంది? అసలెందుకు చనిపోయింది. అప్పట్లో వివరాలు కనుక్కోవాలనిపించలేదు. letter విప్పాను.

"నా జీవనజ్యోతి రాజా"కి


నిన్ను ఇలా ఎందుకు సంభోదిస్తున్నానో తెలుసా ? జీవితంలో నేను జ్ఞాపకముంచుకో దగ్గది నీప్రేమజ్యోతి ఒక్కటే కనుక. రాజా ! నా జీవితం ఎవ్వరితో ముడి వెయ్యాలనుకోలేదు. ఎందుకో తెలుసా ? నా ఆయుప్రమాణం చాల తక్కువని నాకు తెసుకాబట్టి. ఇది తెలిసికూడ నీతో స్నేహాన్ని పెంచుకున్నానంటే నీప్రభావం నామీద ఎంతవరకూ వుందో ఊహించగలవు నేనడగక పోయినా ఈ ద్రోహానికి నన్ను క్షమిస్తావని నాకు తెలుసు. నీది అమృత హృదయం. అలాంటి హృదయాన్ని భాదించిన పాపానికి భగవంతుడ నేహాడు ఏశిక్ష వేసినా అనుభవించడానికి సిద్ధంగాఉన్నాను కాని నీప్రేమ మాత్రమే నేను ఈప్రపంచాన్ని వదిలే సమయంలో తృప్తినిస్తుంది రాజా ! భగవంతుడు వరం, శాపం అందరికీ ఏది వరమో ఏదిశాపమో అనుభవంలోకి వస్తేనేగాని తెలియదు. చిన్నతనంనుండి భగవంతుడు నాకు అపురూపమైన అందం ఇచ్చాడు. కాని దాని వెనుక భయంకరమైన గుండెజబ్బును కూడ ప్రసాదించాడు. వయసు

వచ్చినకొలది జబ్బు ఎక్కువయ్యేది కాని తగ్గేది లేదు. నాకు అందరిలాగ చదువుకోవాలనిపించేది. చదివితే నా జబ్బు తీవ్రమౌతుందని రెస్టుకావాలని డాక్టర్లు చెప్పారు. నాకు వయసు, జబ్బుతో పాటు విచక్షణ డాక్టర్ల మాటల్లో నిజానిజాలు గ్రహించ గలిగే శక్తి కూడా పెరిగింది నాకు చదువు లేదు కాని కనీసం చదువుకున్న పిల్లలా ప్రవర్తించాలని తాపత్రయం ఉండేది నేను కాలక్షేపానికి చదివిన పుస్తకాలు నామెదడుకు పదును పెట్టాయి. నేనెక్కువ రోజులు బ్రతకనని మా ఇంట్లో అందరికీ తెలుసు. అయినా నాకు తెలియకుండా ఉండాలని తాపత్రయ పడేవారు. తొందర్లో తగ్గిపోతుందని డాక్టర్లు చెప్పారని చెప్పేవారు "పిచ్చివాళ్ళు" అని మనసులోనే నవ్వుకొనేదాన్ని అప్పట్లో బలవంతాన్ని చనిపోవాలన్న కోరిక ఉండేది. బ్రతుకుతానన్న ఆశ ఏమాత్రం కూడా వుండేదికాదు. నిర్లిప్తంగా రోజులు గడచిపోయేవి. నాస్వల్ప జీవితం మీద సానుభూతి కాబోలు మాఇంట్లో నాకు ప్రత్యేకమైన స్థానమేర్పరచింది. నేను ఏది కావాలన్నా నిముషాలమీద చేసేవారు. ఈ జీవితంలో ఏడుపు అంటే ఏమిటో తెలియకుండా పెంచారు. చివరికి మీతో స్నేహాన్ని కూడా అందుకే అంగీకరించారని నా అనుమానం నేనందమైన దాన్నని తెలుసు నాప్రభావం ఎవరి మీద పడకూడదని ఎవరి జీవితంతోను నాజీవితం ముడిపడకూడదని ఎవరికీ నేను తీరని బాధ కాకూడదని అందరికీ దూరంగా మసలేదాన్ని. ఎవరికీ కనిపించకుండా జాగ్రత్త పడేదాన్ని అటువంటి సమయాల్లో మీరు ఈవూరు కొత్తగా రావటం మంజుల పరిచయం జరిగింది. ఒక రోజు మంజుల మిమ్మల్ని దూరం నుండి చూపించి "మా అన్నయ్య" అంది మొదటి చూపులోనే మీరు నన్నాకర్షించారు. ఏదో ప్రత్యేకత వుంది అనిపించింది. మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేది స్కూలికి వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు కిటికీ వారనుండి గమనించేదాన్ని. మీతోమాట్లాడాలన్న ఆత్రుతని అణచుకోవాలని ఎంత ప్రయత్నించినా నా వశం అయ్యేదికాదు. ఉన్న కొద్దిపాటి జీవితాన్ని మధురంగా చేసుకోవాలని ఆనందంగా గడపాలని ప్రేమంటే ఏమిటో తెలుసుకోవాలని కోరికనాకు తెలియకుండానే బలీయం కాసాగింది. అందుకే నీతో స్నేహాన్ని కావాలని పెంచుకున్నాను. ప్రేమంటే ఏమిటో తొలిసారిగా రుచి చూసేను.

మీరు చూపిన ప్రేమ మార్గంలో మీకు సంతృప్తి నివ్వలేని యీ సరసిజను క్షమించగలరా? వచ్చేజన్మ అంటూ వుంటే మనం తప్పక కలుసుకుంటామని నా అంతరాత్మ చెబుతుంది. అంతవరకు నీళ్ళు నిండిన కళ్ళతో ఎదురు చూచే.

మీ

సరసిజ




డిశంబరు నెల

**విపంచి**

96 పేజీలతో మూడు రంగుల ముఖచిత్రంతో సర్వాంగ సుందరంగా వెలువడుతుంది ఏజంట్లు తమకుకావలసిన కాపీలకు 25% కమిషను మినహాయించుకొని డబ్బు ముందుగా పంపాలి

వివరాలకు : విపంచి, డాబాగార్డెన్స్ విశాఖపట్నం-20.